ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 19.02.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. విపత్తు సహాయ నిధి కింద తెలంగాణకి 231.75 కోట్ల రూపాయల మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

2. నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్ ఈరోజు న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు.

3. ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ 2025-26 సంవత్సరం బడ్జెట్ లో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి అధిక నిధులు కేటాయిస్తామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

4. ప్రయాగ్‌రాజ్ లో మహాకుంభ మేళా ఈనెల 26తో ముగుస్తుందని , దీని గడువును పొడిగిస్తున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తమని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

**కేంద్ర నిధులు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో సహా అయిదు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం విపత్తు సహాయ నిధులు మంజూరు చేసింది. తెలంగాణకు 231.75 కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్ కు 170.99 కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. గత ఏడాది సంబవించిన తుపాన్, వరదల బాధితులను ఆదుకునే ప్రక్రియలో భాగంగా ఈ రెండు రాష్ట్రాలతో పాటు ఒడిస్సా, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాలకు ఈ నిధులను అంద చేస్తుంది. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం 27 రాష్ట్రాలకు రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి కింద 18 వేల 323 కోట్లు , 18 రాష్ట్రాలకు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి కింద 4 వేల 808 కోట్ల రూపాయలు విడుదల చేసింది.

పీఐబీ

**GYANESH KUMAR-CEC**

భారత నూతన భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్ ఈరోజు న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ గా రాజీవ్ కుమార్ నిన్న పదవి విరమణ చేయడంతో ఆయన స్థానంలో జ్ఞానేష్ కుమార్ నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారత పౌరుడు ఓటరుగా నమోదు చేసుకొని తప్పకుండా ఓటు వేయాలని కోరారు. భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల చట్టాలు , నియమాల ప్రకారం , ఎన్నికల సంఘం ఓటర్లకు మార్గదర్శకంగా ఉంటుందని అన్నారు.

NSD

**భట్టి**

ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ , వచ్చేఆర్థిక సంవత్సం బడ్జెట్ లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి అధికనిధులు కేటాయిస్తామని ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. అత్యధిక పేద, మధ్యతరగతి ప్రజలు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంపై ఆధారపడి ఉన్నారని ఆయన గుర్తు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహతో కలిసి భట్టి విక్రమార్క నిన్న సచివాలయం నుంచి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో నిర్లక్ష్యా నికి గురైన విద్య, వైద్యం, ఆహార భద్రత విభాగాలను బలోపేత చేస్తామని , రాష్ట్రంలోని వైద్య కళాశాలల భవనాల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తామని వివరించారు. అన్ని జిల్లాల్లో శాస్త్ర , సాంకేతిక ప్లానిటోరియాలను నిర్మించే ప్రతిపాదన ఉందని మంత్రులు ఈ సందర్భంగా చెప్పారు.

డెస్క్

**సీఎస్**

రాష్ట్రంలోని ఆయకట్టుకు యాసంగిలో పంట పొలాలకు నీరు సక్రమంలా సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల కాలువలను , తూములను ధ్వంసం చేసి నీరు తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి పారుదల , ప్రజారోగ్యం , మిషన్ భగీరథ, జలమండలి, విద్యుత్ శాఖల ఉన్నతాధికారుల తో శాంతికుమారి సచివాలయంలో నిన్న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిమాండ్ కు తగినట్లు విద్యుత్ అందుబాటులో ఉందని, వ్యవసాయ , పారిశ్రామిక రంగాలక , గృహాలకు నిరాటంకంగా విద్యుత్ సరఫరా జరిగేలా రోజువారీ సమీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోలేని జిల్లాలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని శాంతికుమారి చెప్పారు.

డెస్క్

**ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు**

వేసవి ప్రారంభంలోనే జిల్లాలో ఏజెన్సీ మండలాలైన జైనూర్ , సిర్పూర్ (యు) , లింగాపూర్, కెరమేరి, తిర్యాని మండలాల్లోని గుట్టల ప్రాంతంలో ఉన్న పలు గ్రామా లకు భగీరథ నీరు సరఫరా కాకాపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి జైనూర్ , కెరమెరి మండలాల్లోని పలు గ్రామాలను సందర్శించారు తమ గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు. దీనిపై మా విలేకరి అందిస్తున్న మరిన్ని వివరాలు

వాయిస్ కాస్ట్

పిటిసి, ఆసిఫాబాద్

**బర్డ్ ఫ్లూ**

వనపర్తి జిల్లా, మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలోని ఒక పౌల్ట్రీ ఫామ్ లో నిన్నటి నుంచి సుమారు రెండు వేల కోళ్లు చనిపోయాయి. ఈ నేపథ్యంలో వనపర్తి జిల్లా పశు వైద్యశాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి ఈ ఉదయం పౌల్ట్రీ ఫామ్ సందర్శించారు. కొక్కెర వ్యాధి కారణంగా కోళ్లు చనిపోయినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామని , వాటిని ల్యాబ్ లో పరీక్షించిన తరువాత వ్యాధిని నిర్ధారిస్తామని ఆయన తెలిపారు. కాగా, ప్రజలు కోడి మాంసం తినకపోవడం మంచిదని పశు వైద్య శాఖ అధికారి సూచించారు.
పిటీసీ...వనపర్తి

**శ్రీధర్ బాబు**

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లిలో ఐటీ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని , ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు ప్రతిపాదన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలనలో ఉందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రైతుభరోసా , రుణమాఫీ లాంటి హామీల అమలు ను రేవంత్ రెడ్డి

నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు.  గత రాత్రి బెల్లంపల్లిలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సభలో శ్రీధర్ బాబు అన్నారు.        కాగా..  మంచిర్యాలలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలకు పైగా అందిందని చెప్పారు.

పీటీసీ...మంచిర్యాల

**కూరగాయల సాగు**

మహబూబాబాద్ జిల్లాలో ఆయిల్ పామ్ తోటలో అంతర పంటలుగా కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎకరానికి 2 వేల 100 రూపాయల రాయితీ ఇస్తుందని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న చెప్పారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ ... మరియన్న**

పిటిసి, మహబూబాబాద్

**జీహెచ్ఎంసీ**

హైదరాబాద్ యాకుత్ పురలోని గంగానగర్ నాలాను జీహెచ్ఎంసీ కమీషనర్  ఇలంబర్తీ, స్థానిక శాసన సభ్యులు జాఫర్ హుస్సేన్ ఈరోజు పరిశీలించారు. రెయిన్ బజార్      లో  నాలా బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గంగానగర్ నాలాపై సమగ్ర సర్వే  చేసి నివేదిక అందజేయాలని అధికారులకు సూచించారు.
పీటీసీ...హైదరాబాద్

## MAHAKUMBH-EXTENSION

ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహాకుంభ మేళా ఈనెల 26తో ముగుస్తుందని అయితే ఈ మేళా తర్వాత కూడా     కొనసాగుతుందనే  వార్తల్లో నిజం లేదని   ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం , మహాకుంభమేళా అథారిటీ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమంలో విస్తృతంగా జరుగుతున్న

పుకార్లు పూర్తిగా అవాస్తవమని ప్రయాగ్‌రాజ్ జిల్లా మేజిస్ట్రేట్ రవీంద్ర మంధద్ స్పష్టం చేశారు. "మహాకుంభమేళా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 26వ తేదీన ముగుస్తుంద ని తెలియజేశారు . మహాకుంభ మేళాను పొడిగించాలని ప్రభుత్వం , జిల్లా యంత్రాంగం నుండి ఎటువంటి ప్రతిపాదన రాలేదని, కనుక కుంభ మేళా పొడిగింపు పుకార్లను నమ్మవద్దని మంధాద్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

NSD

**యాదాద్రి**

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ గోపురం ఆవిష్కరణ మహోత్సవాలు ఈ రోజు ప్రారంభమవుతున్నాయి. అయిదు రోజుల ఈ ఉత్సవాలను పురస్కరిం చుకుని ఈనెల 23వ తేదీ వరకు ఆర్జిత శ్రీ సుదర్శన నారసింహ హోమం క్రతువును రద్దు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి తెలిపారు.

డెస్క్

**కలెక్టర్ –నిర్మల్**

నిర్మల్ జిల్లాలో అర్హులైన వా రికి రేషన్ కార్డులు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చెప్పారు. సంబంధిత దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి శాసనమండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన వెంటనే కార్డులు అందిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పీటీసీ...నిర్మల్

**కలెక్టర్ తనిఖీ**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కాశ్మీర్ గడ్డ ప్రభుత్వ ఎస్సీ క ళాశాల బాలికల హాస్టల్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గత రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ మెస్ , బాలికల వసతి గదులను, ఆర్వో వాటర్ ప్లాంటు ను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం పోషకాహారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న

సౌకర్యాలన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని     కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

పీటీసీ...కరీంనగర్